## 6 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలి

### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గాయత్రి

**పెద్దేముల్, జనవరి 12, ప్రభాతవార్త:**
2024-25 విద్యా సంవత్సరానికి గాను పెద్దేముల్ మండలం గొట్లపల్లి ఆదర్శ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశం కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గాయత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గాయత్రి మాట్లాడుతూ 6 నుంచి 10వ తరగతి వరకు ఈ నెల 12 నుంచి పిబ్రవరి 22 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఏప్రిల్ 1 నుంచి హాల్ టికెట్లు పొందాలని, ఏప్రిల్ 7న పరిక్ష రాయాలని అన్నారు. 6వ తరగతికి ఉదయం 10-00 గంటల నుంచి మద్యాహ్నం 12-00 వరకు, 7 నుంచి 10వ తరగతి వరకు మద్యాహ్నం 2-00 నుంచి 4-00 వరకు పరిక్షలు రాయవలసి ఉంటుం దని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ సమీప ఇంటర్‌నెట్ సెంటర్లలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొని, అప్లికేషన్ ప్రింట్‌తో పాటు సంబందిత జిరాక్స్ కాపిలను జతచేసి పాఠశాల పనిదినాలలో సమర్పించాలని కోరారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌ల సీజ్ : ఎస్ఐ

**బొంరాస్‌పేట్, జనవరి12, ప్రభాతవార్త :** అనుమతి లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌లను ఎస్ఐ శంకర్, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులతో కలిసి సీజ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బొంరాస్‌పేట్ మండలం మహంతీపూర్ గ్రామ శివారులో అక్రమంగా 20 ట్రాక్టర్ల ఇసుక డం ప్‌ను శుక్రవారం తెల్లవారుజామున రెవెన్యూ అధికారుల సమక్షంలో సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ శంకర్ తెలిపారు. ఇసుక తరలించేందుకు ప్రభుత్వ అనుమతులుతప్పనిసరి, అనుమతి లేకుండా ఇసుకను నిలువచేయడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరం అలాంటి వారిపై కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక డంప్‌లను సీజ్ చేసిన ఎస్ఐ శంకర్

జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

## జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జిగా జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

**వికారాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్చార్జిగా జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ శుక్రవారం బాద్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం 32 మంది గ్రంథాల సంస్థ చైర్మన్ లను తొలగించిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జిగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గ్రంథాలయ సంస్థ సెక్రటరీ సురేష్ బాబు తో గ్రంథాలయానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. గ్రంథాలయానికి సంబంధించి పాఠకులకు అందుతున్న మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల సంస్థ డిప్యూటీ లైబ్రరీయన్ కిషన్ తదితరులు ఉన్నారు.

## చెంచుల జీవనోపాధి కోసం మెరుగైన వసతుల కల్పనకు కృషిచేస్తాం

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**పెద్దేముల్, జనవరి 12, ప్రభాతవార్త:** చెంచుల జీవనోపాధి కోసం మెరుగైన వసతుల కల్పనకు కృషిచేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. ఈ నెల 15న జన్‌మన్ కార్యక్రమం నిర్వహణ సందర్భంగా శుక్రవారం పెద్దేముల్ మండలం చైతన్యనగర్‌లో సంబందిత శాఖ అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ 15వ తేది నాడు దేశ ప్రదాని నరేంద్రమోడి ప్రజలను ఉద్దెశించి మాట్లాడే క్రమంలో 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. లబ్దిదారులకు అందజేయవలసిన ఆదార్‌కార్డు, విద్యుత్, ఇంటింటికి నల్లా కనెక్షన్లు, బ్యాంకు ఖాతాలు, కుల ధ్రువీకరణ పత్రాలు ఇప్పటికే అందజేయడం జరిగిందని అన్నారు. ఇంకా ఎవరైన మిగిలిపోయిన వారు ఉంటే వారందరికి ఇట్టి సదుపాయాలని కల్పించాలని అధికారులకు సూచించారు. పిఎం జెన్‌మన్ కార్యాక్రమం ద్వారా ప్రతి ఒక్క లబ్దిదారుడికి మేలు చేకూరుతుందని, అర్హులైన ప్రతి లబ్దిదారునికి సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సెలవుగా భావించకుండా అధికారులు ప్రజలందరు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఆర్‌డిఓ శ్రీనివాస్ రావు, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఇందిరా, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ, ఎల్ డిఎం రాంబాబు, ఈడియం మహమూద్ అలీ, మిషన్ భగిరథ ఈఈ బాబు శ్రీనివాస్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, తహసిల్దార్ కిషన్, ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ వీరేశం, ఆర్ఐ రాజురెడ్డి, సర్పంచ్ పి.లలిత, పంచాయతీ కార్యదర్శి సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

### ఎన్‌డిఆర్ఎఫ్ ఆద్వర్యంలో అవగాహన

ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**తాండూరు, జనవరి 12, ప్రభాతవార్త :** ఏదైనా అనుకోని ప్రమాదాలు సంభవిం చినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించి నివా రించవచ్చని జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్‌డిఆర్ఎఫ్) అధికారులు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎన్‌డిఆర్ఎఫ్ ఆద్వర్యంలో జాతీయ విపత్తున నియంత్రణ చర్యలపై అవగాహన కల్పించారు. ఎన్‌డిఆర్ఎఫ్ అడిషనల్ ఎస్పీ దామోదర్‌సింగ్ ఆద్వర్యంలో ప్రతేయక బృదం పలు ప్రదర్శనలు చేశారు. ప్రకృతి పరంగా గాని మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంబవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై ప్రయోగాత్మకంగా ప్రదర్శనలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్‌డిఆర్ఎఫ్ అడిషనల్ ఎస్పీ దామోదర్‌సింగ్ మాట్లాడుతూ.. ఏదైనా అనుకోని ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు అందరు అప్రమత్తంగా వ్యవహరించి నయంత్రించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకృతి విపత్తులు సంభవించనప్పుడు ఎన్‌డిఆర్ఎఫ్ దళాలు మందుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తారాసింగ్, డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్, ఎన్‌డిఆర్ఎఫ్ ఐఎన్ఎస్పీ ప్రదీప్, ఎస్ఐ సుధీర్, నవీన్, కానిస్టేబుల్ రవీందర్, బృదం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీల నియామకాలు ఇప్పట్లో లేనట్లే?

**వరుస ఎన్నికలే జాప్యానికి కారణం?**
**ఆశావాహులకు తప్పని నిరీక్షణ**
**రిజర్వేషన్లు కొనసాగిస్తే బీసీ మహిళలకే ఛాన్స్?**
**రిజర్వేషన్లు ఎత్తివేస్తే జనరల్ స్థానమే**

ఆమనగల్లు పట్టణంలోని మార్కెట్‌యార్డు

**ఆమనగల్లు, జనవరి12, ప్రభాతవార్త:** మార్కెట్ కమిటీల నియామకాలు ఇప్పట్లో లేనట్లే తెలుస్తుంది. వరుసగా వస్తున్న ఎన్నికలే కమిటీల నియామకం జాప్యానికీ గల కారణం కానున్నాయి. రెండేళ్ళ కాలం ఉండే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై నేతలందరో గంపెడాశలు పెట్టుకుంటారు. ఫిబ్రవరి లేదా మార్చి నెలలో పార్లమెంట్ ఎన్నికల మొదలు తరువాత వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు మర్కెట్ కమిటీల నియామకాలకు అడ్డుగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల తరువాత పంచాయతీరాజ్, ఆతరువాత మున్సిపాలిటీ ఎన్నికలు రానున్నాయి. సర్పంచుల పదవికాలం ఈనెల 31నాటికి అయిపోతుంది. దాని తరువాత మండల పరిషత్ పాలకవర్గం, ఆతరువాత చివరి విడతలో మున్సిపాలిటీ పాలకవర్గం పదవికాలం ముగిసిపోనున్నది. మొత్తంగా 2024 సంవత్సరంలో చివరి నాటికి అన్ని ఎన్నికలు పూర్తి కానున్నాయి. కాగా నియోజకవర్గంలో రెండు వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉన్నాయి. నియోజకవర్గం కల్వకుర్తి, ఆమనగల్లులో వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉన్నాయి. ఈరెండింటికి కమిటీలు వేసేందుకు నియోజకవర్గ ఎమ్మెల్యేలకు సవాలుగా మారుతుంటుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2021 అక్టోబర్ మాసంలో కమిటీల నియామకాలు చేపట్టగా గతేడాది 2023 అక్టోబర్ మాసంలో వారి పదవి కాలం ముగిసింది. వివిధ సామాజిక వర్గానికి సమన్యాయం చేయాలనే ఉద్దేశంలో తెలంగాణ రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటిసారి మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లు ప్రక్రియను అవలంభించారు. దీంతో ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ జనరల్ స్థానంతో భర్తి చేయగా, కల్వకుర్తికి బీసీ సామాజిక వర్గానికి కేటాయించారు. రిజర్వేషన్ల అనుసరిస్తే ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ మహిళను వరించే అవకాశాలు ఉన్నాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడంతో రిజర్వేషన్ల ప్రక్రియ కొనసాగింపుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వ రిజర్వేషన్లు కొనసాగిస్తుందా లేక కొత్త పద్ధతిలో మార్పు చేస్తుందా అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై అధికార కాంగ్రేస్ పార్టీ నేతలు చాలా మంది ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తుంది. ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు చెందిన ముఖ్య నేతలు చాలా మంది చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తుంది. కాగా వారి ఆశలకు ఎన్నికలు అడ్డుగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై ఉత్కంఠ**

స్థానిక సంస్థల పదవికాలం ముగిసిపోతుండడంతో రిజర్వేషన్లపై సర్వత్ర ఉత్కంఠ నెలకొన్నది. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ పంచాయతీరాజ్ చట్టంలో సవరణలు చేపట్టి స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను అన్ని ఒక్కో సామాజిక వర్గానికి వరుసగా రెండుసార్లు మొదటిసారి, రెండవసారి ఐదేళ్ళ చొప్పున ఉండేలా మార్పులు తీసుకువచ్చి అమలు చేశారు. ఒకే సామాజికి వర్గానికి ప్రయోజనం పొందేలా వరుసగా రెండు పర్యాయాలు రిజర్వేషన్లు అమలయ్యేలా జీవోలు విడుదల చేశారు. దీంతో నేడు సర్వత్ర ఉత్కంఠ నెలకొన్నది. సర్పంచుల పదవికాలం జనవరి31నాటికి ముగిసిపోతుండడంతో తిరిగి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారూ? గత ప్రభుత్వ రిజర్వేషన్ల ప్రక్రియను కొనసాగిస్తారా? అనే చర్చ మొదలై సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం కొలువుదీరడంతో కేసీఆర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల ప్రక్రియను కొనసాగిస్తుందా, లేక ఉమ్మడి రాష్ట్రంలో అవలంభించిన విధంగానే రిజర్వేషన్ల కేటాయింపు కొనసాగిస్తుందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. దీంతో సర్పంచులతోపాటు రాజకీయ వర్గాలలో పంచాయతీరాజ్ రిజర్వేషన్లపై అందరిలో ఆసక్తి నెలకొన్నది. పదవికాలం ముగియడానికి రోజులు మాత్రమే ఉన్నా, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. ఎన్నికల చర్యలు అంత వేగంగా కనిపించకపోవడంతో సకాలంలో ఎన్నికలు జరిగే అవకాశాలు లేవంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ప్రస్తుతం ఉన్న సర్పంచుల పదవికాలాన్ని పొడిగిస్తారా లేక ప్రత్యేక అధికారుల పాలనను చేపడుతారనే చర్చ జోరుగా జరుగుతుంది. రెండు నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు వరుసగా జరిగే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

గంజాయి తరలిస్తూ పట్టుబడిన నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన ఎక్సైజ్ పోలీసులు

## అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులు అరెస్టు

### 10 కిలోల గంజాయితో పాటు వ్యాగన్ కారు, బైక్ స్వాధీనం

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12, ప్రభాత వార్త:** అక్రమంగా పది కిలోల గంజాయిని తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐ. మల్లయ్య తెలిపారు. ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మల్కాజ్‌గిరి ఎక్సైజ్ సూపరింటెండ్ ఆదేశాల మేరకు మేరకు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు ఓఆర్ఆర్ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టాగా వ్యాగన్ కారులో గంజాయి తరలిస్తుండగా ఇద్దరు వ్యక్తులు పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన వారి నుండి దాదాపు పది కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయిని తరలిస్తున్న వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా గంజాయిని అరకు ప్రాంతంలో తక్కువ ధరకు కొనుగోలు చేసి మేడిపల్లి, కీసర పరిసరా ప్రాంతాల్లో గల కళాశాల విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన నిందితులతో పాటు మరో ముగ్గురుతో పాటు మోటర్‌సైకిలును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీసులకు పట్టుబడిన నిందితుల్లో ప్రణీత్ ( 24 ) కరీంనగర్, సతీశ్ ( 25 ) కాకినాడ, శివరాం ( 28 ) తూర్పు గోదావరి, హేమంత్ ( 21 ), హన్మకొండ, మధుకుమార్ ( 22 ) కాకినాడవాసిగా పోలీసులు తెలిపారు. వీరి వద్ద నుండి పది కిలోల గంజాయితో పాటు వ్యాగర్ కారు, మోటార్ సైకిలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన సొత్తు విలువ దాదాపు పది లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. విలేకరుల సమావేశంలో సీఐ మల్లయ్యతో పాటు మల్కాజ్‌గిరి టాస్క్‌ఫోర్స్ సీఐ భారత్‌భూషణ్, ఎస్సైలు పురుషోత్తం రెడ్డి, ధన్‌రాజు, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలి

చేవెళ్లలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహంను ప్రారంభించిన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపి రంజీత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య

**ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు మళ్లీ రూపకల్పన చేస్తాం**
**పాలమూరు ఎత్తిపోతలతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సస్యశ్యామలం**
**తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడి**

**చేవెళ్ల, జనవరి 12, ప్రభాతవార్త** స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డిలు ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఎంపి రంజీత్‌రెడ్డి, చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి, కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి పామెన బీంభరత్, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, చేవెళ్ళ సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డిలతో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానందను అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సస్యశ్యామలం చేసేందుకు గతంలో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేసిందని, టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు డిజన్‌ను మార్చి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. మళ్లీ కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు గతంలో శంఖుస్థాపన చేసిన ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను సస్యశామలం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడిందన్నారు. పాలమూరు రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకంను గతంలోనే అమలు చేయాలని నిధులు మంజూరు చేశామని, మళ్లీ పాలమూరు ఎత్తిపోతల పథకంతో సాగునీరు తాగునీరును అందిస్తామన్నారు. గతంలో కాంగ్రేస్ ప్రభత్వం శంఖస్థాపనలు చేసిన పథకాలను పూర్తి చేసి రైతులకు మెలు చేసేందుకు నిద్దంగా ఉన్నామన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఉపాధి అవకాశాలనను కల్పించేందుకు పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యకమంలో భారత సాహిత్య పరషత్ సంఘటన కార్యదర్శి భాస్కరయోగి, చేవెళ్ల ఎంపిటిసిలు సున్నపు వసంతం, గుండాల రాములు, ముదిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపిపి బాల్‌రాజ్, సినియర్ న్యాయవాది గురువారెడ్డి, సీనియర్ నాయకులు రమణారెడ్డి, మర్పల్లి క్రిష్ణారెడ్డి, బల్వంత్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సమతవెంకట్‌రెడ్డి, రామస్వామి, టెకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, గంగి యాదయ్య, పోట్ట రామక్రిష్ణా, కోజ్జంకి వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, పెంజర్ల అనంతరెడ్డి, అత్తెల్లి అనంతరెడ్డి, ఎర్రమల్లేష్, అత్తెల్లి విఠల్‌రెడ్డి, ఆత్తెల్లి మధుసూదన్‌రెడ్డి, కమ్మెట నర్సింహారెడ్డి, బ్యాగరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఇగ్నైట్ ఫెస్ట్‌లో సత్తా చాటిన చేవెళ్ల గురుకుల బాలికలు

## రాష్ట్ర స్థాయి ఇగ్నైట్ ఫెస్ట్‌లో చేవెళ్ల గురుకుల బాలికల హవా

**మొయినాబాద్, జనవరి 12 ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి ఇగ్నైట్ ఫెస్ట్ 2023 2024లో చేవెళ్ల గురుకుల బాలికలు తమ సత్తా చాటారు. ఘట్కేసర్‌లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫెస్ట్‌లో రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల నుంచి 1600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థినులు స్పెల్ బీ విభాగం నుంచి 8వ తరగతి చదువుతున్న కె.మణిదీప్తి ద్వితీయ స్థానంలో నిలిచి రూ.7500 నగదు బహుమతిని, ఉపన్యాస పోటీల్లో 6వ తరగతి చదువుతున్న కె.సాహితి తృతీయ స్థానంలో నిలిచి రూ.5 వేల నగదును గెలుచుకున్నారు. ముఖాముఖి (డిబేట్)లో ఇంటర్ ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతున్న ఆశ్రిత తృతీయ స్థానంలో నిలిచి రూ.5 వేల నగదు బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుకులాల కార్యదర్శి నవీన్ నికోలస్, జాయింట్ సెక్రటరీ శారద, డిప్యూటీ సెక్రటరీ వెంకటలక్ష్మి, హెచ్ఆర్ఆర్ ఈస్ట్ రీజియన్ ఆర్‌సిఓ నాగ కళ్యాణి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. పశ్చిమ ప్రాంతీయ సమన్వయ అధికారి డా.శారదవెంకటేష్, చేవెళ్ల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, పాఠశాల పేరెంట్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు విజేతలైన విద్యార్థినులను అభినందించారు.

# మెడికల్ కాలేజీ స్థలాన్ని పరిశీలించిన ఉన్నతాధికారుల బృందం

ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఆసుపత్రి స్థల పరిశీలన చేస్తున్న అధికారుల బృందం

**కందుకూరు, జనవరి 12, ప్రభాతవార్త:** కందుకూరు మండలం మీర్ఖాన్‌పేట గ్రామ పరిధిలో ఏర్పాటుచేయ తలపెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ స్థలాన్ని ఉన్న తాధికారుల బృందం పరిశీలించింది. ఈ విషయమై మండల తహసీల్దార్ గోపాల్ మాట్లాడుతు మీర్ఖాన్‌పేట గ్రామం రెవెన్యూ పరిదిలో సర్వేనెంబర్ 112 లొ 32 ఎకరాల భూమిని కేటాయిస్తు అనాటి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అందులో మెడికల్‌కాలేజీ తోపాటు 450 పడకల అసుపత్రి నిర్మానానికి రూ 176 కోట్ల నిదులను మంజూరిచేసింది. దానికి సంబందించి గతయేడాది అక్టోబర్‌లో భవన నిర్మానాలకు సంబందించి శంకుస్తాపనలు చేయడం జరిగింది. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీకి సంబందించిన సమాచారం కోసం పరిశీలనకై ఏరాపటు చేసిన డా, విమలథామస్ ప్రభుత్వ మెడికల్‌కాలేజీ సిద్దిపేట టిం‌మ్స్, డా జె సత్యనారాయణ ప్రిన్సిపల్ ఐ/సి జియంసి మహేశ్వరం, డా కె జె కిశోర్‌కుమార్ హెచ్ఒడి జిఎంసి నిజామాబాద్, ఇతర అధికారులతో కూడిన బృదం సభ్యులు శుక్రవారం మెడికల్ కాలేజీ ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారని మండల తహసీల్దార్ గోపాల్ తెలిపారు. ఈ విషయమై స్తానిక ఎంపిటిసి కాకి రాములు, నాయకులు చిర్రసాయిలు మాట్లాడుతు గ్రామీన ప్రాంతాలలో మెడికల్ కాలేజీతోపాటు 450 పడకల అసుపత్రి ఏర్పాటు చేయడం అనందకరమన్నారు. అసుపత్రి ఏరాపటు వలన ఇక్కడి ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని రోగులకు మంచి వాతారనం తోపాటు వ్యయప్రయాసలు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం చొరవచూపి మెడికల్ కాలేజీతోపాటు అసుపత్రి నిర్మానాలను వెంటనే చేపట్టి ప్రజలకు మేలుజరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కలెక్టరేట్ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీల్లో మహిళా ఉద్యోగులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 12, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ అధికారిణి (డిఆర్ఓ) హరి ప్రియ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ముగ్గుల పోటీలు, సంబరాలు కలెక్టరేట్ మహిళా ఉద్యోగులు జరుపుకున్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. అయితే ముగ్గుల పోటీల విజేతలకు కలెక్టరేట్‌లో జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బహుమతులను ప్రధానం చేయటం జరుగుతుందని కలెక్టరేట్ ఎఒ రాంమోహన్ పేర్కొన్నారు.

# యువతకు స్ఫూర్తి దాత స్వామి వివేకానంద

### మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

**శామీర్‌పేట, జనవరి 12, ప్రభాతవార్త** యువతకు స్ఫూర్తి దాత స్వామి వివేకానంద అని, అందరు ఆదర్శంగ తీసుకుని ముందుకు నడవాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగ మూడుచింతలపల్లి మండలంలోని కేశ్వాపూర్ చౌరస్తా-తూంకుంట గ్రామాల మధ్య స్వామి వివేకానంద నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే మల్లారెడ్డి విచ్చేసి ఆవిష్కరించారు. విగ్రహా దాత, రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెంగారి మాదవరెడ్డి, కేశ్వాపూర్ సర్పంచు బి. ఇస్తారి, తూంకుంట సర్పంచు లక్ష్మిల ఆధ్వర్యంలో విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆయా గ్ర

## పాటిగడ్డ మల్టీపర్పస్ ఫంక్షన్ హాలును వారం రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలి

**అధికారులకు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని ఆదేశం**

మల్టీ పర్పస్ ఫంక్షన్ హాలు ను సందర్శించిన ఎమ్మెల్యే తలసాని

బేగంపేట జనవరి 12,ప్రభాతవార్త: సనత్‌నగర్ నియోజకవర్గం పరిధి లోని బేగంపేట డివిజన్ పాటిగడ్డ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాలులో మిగిలి ఉన్న అన్ని పనులను పూర్తి చేసి వారం రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని మాజీ మంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన బేగంపేట డివిజన్ పాటిగడ్డలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాలును వివిధ శాఖల అధికారులతో కల్సి సందర్శించారు.ఫంక్షన్ హాలులో లిఫ్ట్ ఏర్పాటు ,డ్రైనేజీ కనెక్షన్ పెండింగ్ ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకు రాగా వెంటనే డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలని సంబంధిత శాఖాధికారులను తలసాని ఆదేశించారు. లిఫ్ట్ ఏర్పాటుకు కూడా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజలు ఫంక్షన్‌ల నిర్వహణ కోసం ప్రయివేటు ఫంక్షన్ హాల్సును ఆశ్రయించాల్సి వస్తుందని,అందుకోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు.ఆర్థికంగా వారు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మేలు చేయాలనే ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్సు నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరి, వాటర్‌వర్క్స్ డీజీఎం శశాంక్,జీహెచ్ఎంసీ డీఈ సంతోష్,టౌన్ ప్లానింగ్ ఏసీపీ కృష్టోఫర్, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్,జీహెచ్ఎంసీ ఏఈ తిరుమలేష్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శ్రీహరి, నరేందర్, విశాల్ సూధం,శేఖర్,ఆరీఫ్,వాహెద్,అఖిల్, మెయిన్,అక్బర్,తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**మాధవరం కాంతారావు**

వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కాంతారావు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 12, ప్రభాతవార్త : సనాతన ధర్మాన్ని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు కొనియాడారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని పురష్కరించుకుని కూకట్‌పల్లి అసెంబ్లీ పరిధిలోని వివేకానంద నగర్‌లో గల వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద తన ప్రసంగాల ద్వారా యువతలో స్ఫూర్తి నింపడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పారని కొనియాడారు. ఆయన పుట్టినరోజును దేశ వ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఆయన జీవితం దేశ పునరుత్థానానికి అంకితం చేయబడింది జాతిని జాగృతం చేసిన వివేకానందుని బోధనలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని కొనియాడారు.

## గ్రేటర్‌లో పిజెఆర్ సేవలు మరువలేనివి : కేంద్ర మాజీ మంత్రి సర్వే

కంటోన్మెంట్, జనవరి 12 ప్రభాతవార్త: గ్రేటర్‌లో బడుగు బలహీనవర్గాలకు ఎనలేని సేవలు అందించిన కార్మిక పక్షపాతి పి.జె.ఆర్. ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్‌లు తెలిపారు. కాంగ్రెస్ నేత డి.బి.దేవేందర్ (దేవుడు) ఆధ్వర్యంలో శుక్రవారం పి.జనార్ధన్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని సికింద్రాబాద్ జె.బి.ఎస్,పిజెఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు జంపన ప్రతాప్ చేతుల పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.జె. ఆర్. అభిమాన సంఘం నేతలు ముప్పిడి గోపాల్, బొల్లు కిషన్, మర్రి అమరేందర్ రెడ్డి, ఆకుల నాగేశ్, బొట్టుప్రభాకర్, నందికంటి రవి, బల్వంత్ రెడ్డి, ఆర్.డి.నాగేశ్ యాదవ్, బాబురావు, మహేందర్, జీవకన్, వరదరాణి, బాల్ రాజ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల పట్ల పోలీసుల ప్రవర్తన మార్చుకోవాలి

**ఇండియన్ నేషనల్ యువజనపార్టీ అధ్యక్షులు క్రాంతికుమార్**

సమావేశంలో మాట్లాడుతున్న క్రాంతికుమార్, కుమార్ యాదవ్

హైదరాబాద్, జనవరి 12,ప్రభాతవార్త: వృత్తిరిత్యా తమక్లైంట్‌లను కలవడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చే న్యాయవాదుల పట్ల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వారిని బెదిరిస్తూ అవమానలకు గురి చేస్తున్నారని ఇండియన్ నేషనల్ యువజన పార్టీ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది క్రాంతికుమార్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు చర్యలను న్యాయవాదుల సమాజం ఎన్నడూ సహించబోదని ఈసందర్భంగా కొన్ని రోజుల క్రితం ముషీరాబాద్ నియోజకవర్గంలోని ఓపోలీస్ స్టేషన్‌లో ఒక సివిల్ కేసు విషయంలో న్యాయవాదితో అసభ్య పదజాలం ఉపయోగించిన ఘటనను ఉదాహరించారు. ఇలాంటి ఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయని, న్యాయవాదులంటే అంత చులకననా అని ప్రశ్నించారు. వెంటనే ఉన్నతాధికారులు తమ కిందిస్థాయి పోలీస స్టేషన్‌లోని అధికారులకు సూచలను చేసి పోలీస్‌స్టేషన్లకు వచ్చే న్యాయవాదుల పట్ల మర్యాదగా ప్రవర్తించేలా చూడాలన్నారు.ఈకార్యక్రమంలో ఆయనతోపాటు న్యాయవాదులు కుమార్‌యాదవ్, హర్ష ,రాహుల్, కనకం, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

హెచ్ఎఫ్ నగర్‌లో సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ కార్యాలయం వద్ద సమస్యలపై కార్పొరేటర్ సిఎన్ రెడ్డికి వినతీ పత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

యూసుఫ్‌గూడ, జనవరి 12, ప్రభాతవార్త : భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి తగిన విధంగా కృషిచేస్తామని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సిఎన్‌రెడ్డి అన్నారు. రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని హబీబ్ ఫాతిమా నగర్ జోన్ కార్యాలయం వద్ద అమావాస్య సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొ రేటర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తరపున ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారికి సమస్యలపై వినతీ పత్రం అందజేశారు. తమకు కార్యాలయం కోసం స్థలం కేటాయించాలని ప్రమాద భీమా కల్పించాలని కోరారు. అనంతరం వారి డైరీని కాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎమ్‌డి అసద్, భవాని శంకర్, సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్‌డి హైమద్, వి.విఠల్, సయ్యద్ ఫారుక్, ముజీబ్, రహీమ్, రాజుగౌడ్, సింగారి యాదగిరి, సింగారి శ్రీను, సంఘమేష్, దశరథ్, రమేష్ నాయక్, ఎమ్‌డి ఎక్బాల్, మన్సూర్, జాఫర్ హుస్సేన్, నాగరాజు, జెపి జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాతలలో అగ్రగణ్యుడు స్వామి వివేకానంద

**ఆచార్య కొలకలూరి ఇనాక్**

పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, జనవరి 12 ప్రభాతవార్త: నవభారత నిర్మాతలలో అగ్రగన్యుడు స్వామి వివేకానందుడని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసొసియేషన్, వేదహిత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతి సందర్భంగా కవిసమ్మేళనం, 'స్వామి వివేకానంద స్ఫూర్తి' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత కె.మురళీమోహన్‌రాజు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడారు. ఉప్పల ఫౌండేషన్ అధినేల ఉప్పల శ్రీనివాస్‌గుప్తమాట్లాడుతూ యువత తలచుకోవాలే కానీ అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేయగలరని చెప్పిన స్వామి వివేకానంద మాటలు నిజం చేయాలని కోరారు. అనంతరం అవార్డులను కూరపాటి నరసింహరాజు, అజయ్‌రాజ్ యాదవ్, చీదరాల చెన్నయ్య, అరుణజ్యోతి, డాక్టర్ డి.చక్రధర్, డాక్టర్ మల్లాది విజయలక్ష్మి, ఎస్.లింగారెడ్డి, డాక్టర్ ముత్తు, బత్తిన నరసింహులుగౌడ్, డాక్టర్ బి.శోభారాణి, పిట్టల అంజయ్య, శివరాణిలకు అందించారు. రచయిత మౌనిక సుంకర, డాక్టర్ ఎస్.రామచంద్రరావు, డాక్టర్ రాధా కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ఘనంగా స్వర్గీయ పి.జనార్ధన్‌రెడ్డి జయంతి

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 12, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్‌లో విజయ్ దుర్గ టిఫిన్ సెంటర్ వద్ద రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్వర్గీయ పి.జనార్ధన్‌రెడ్డి 76వ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పిజెఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఏబ్లాక్ అధ్యక్షులు పట్టోళ్ళ నాగిరెడ్డి, గూడెపు నాగరాజు, సాదు ప్రతాప్‌రెడ్డి, రాచమల్ల శేఖర్‌గౌడ్, జహంగీర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాహుల్ సింగ్, పాండు ముదిరాజ్, శ్రీకాంత్, అనిల్, యశ్వంత్, రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యేకు అభినందనలు

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితను అభినందిస్తున్న బ్రిగేడియర్ సోమ శంకర్, సిఈఓ మధుకర్ నాయక్,బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 12 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా లాస్య నందిత బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు సిఈఓ కార్యాలయంలో జరిగిన బోర్డు పాలక మండలి సమావేశంలో మొదటి సారిగా హాజరైన సందర్భంగా బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ సోమశంకర్, సిఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ మెంబర్ రామక్రిష్ణలు అభినందనలు తెలిపారు.

## ఘనంగా పిజెఆర్ జయంతి

అల్వాల్, జనవరి 12 ప్రభాతవార్త: అల్వాల్‌లో మాజీ సీఎల్పీ నేత స్వర్గీయ పిజెఆర్ జయంతి వేడుక ఘనంగా జరిగింది. వెంకటాపురం కొత్తబస్తీ వద్ద ఉన్న పిజెఆర్ విగ్రహానికి నేతలు కార్యకర్తలు పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు చంద్రశేఖర్, అశోక్ రెడ్డి, సంజీవ్ కుమార్, అఫ్సర్, సిఎల్ యాదగిరి, భాస్కర్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, శివ, రాజసింహారెడ్డి, లక్ష్మణ్‌రావు, కవిత తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ నేత ఎంబిసి మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ పిజెఆర్ జయంతి వేడుకలో పాల్గొనడం విశేషం. ఎన్నికలు ముందు ఆయన కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరారు. పిజెఆర్‌కు అనుంగ శిష్యుడిగా పేరు పొందిన ఆయన తన గురువు జయంతి వేడుకలో పాల్గొనడం జరిగింది.

## సైదాబాద్ వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస మహోత్సవాలు

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : నగరంలోని సైదాబాద్‌లో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ శోభకృత్‌నామ ధనుర్మాస మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గత నెల 17 న ప్రారంభమైన ఉత్సవాలు ఈ నెల 14 వరకు జరుగుతాయని దేవాలయ కమిటీ చైర్మన్ ఎం అశోక్, కార్యదర్శి ఎం సృజన్‌కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం కూడారివల్లి ఉత్సవం ఘనంగా జరిగిందని, 14 న ఉదయం 11 గంటలకు శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం జరుగుతుందని, సాయంత్రం 7 గంటలకు మాధవీధులలో కళ్యాణమూర్తుల ఊరేగింపు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఉత్సవాలను విజయవంతం చేయడంలో కమిటీ సహాధ్యక్షులు ఎన్ భాస్కర్, సి చంద్రమౌళి, కార్యదర్శి పి రుద్రదేవ్, కోశాధికారి కె పురుషోత్తందాస్ కృషి ఉందని వారు తెలియజేశారు. పుణ్యఫలాలను ధనుర్మాసం ప్రసాదిస్తుందని అందుకే పవిత్రమాసంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం

**మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య పిలుపు**

సైఫాబాద్, జనవరి 12 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య చెప్పారు. వర్గీకరణ పేరుతో ఎస్సీలు కాలాన్ని వృదా చేసుకోరాదని, విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంకేతిక తదితర రంగాలలో అభివృద్ధిని సాధించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం నాడిక్కడ జాతీయ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆయుర్వేదిక్ డాక్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన పవ్వుల జాన్‌ను మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించి, నియామకపత్రాన్ని జి.చెన్నయ్య అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాల మహానాడును పటిష్టం చేయాలని

జాన్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న జి.చెన్నయ్య

ఆయన రాష్ట్ర కార్యవర్గానికి, ముఖ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మన్నే శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షుడు తాలూక రాజేష్, నాయకులు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపొజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**

విద్యుత్ అధికారులుతో కార్పొరేటర్

అల్వాల్, జనవరి 12 ప్రభాతవార్త: విద్యుత్ సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని లోతుకుంటలో అధికారులుతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. లో ఓల్టేజి, ఇళ్ళ పైనుంచి వెళుతున్న విద్యుత్ లైన్లకు సంబంధించిన సమస్యలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. సమస్యలు అన్నింటికి త్వరలోనే పరిష్కారం చూపుతామని శాంతి శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఇ భరత్, లైన్‌మెన్ బిక్షపతి స్థానికులు హరీష్ గౌడ్, శేఖర్ గౌడ్, నవీన్, సంజీవ్ రెడ్డి, ప్రదీప్ పాల్గొన్నారు.

## పండగ ప్రత్యేకతపై విద్యార్థులకు అవగాహన

వివేకానంద నగర్‌లోని శ్రీసాయి చైతన్య స్కూల్‌లో ఉగాది వేడుకల్లో బహుమతులు అందజేస్తున్న పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనువాస్

యూసుఫ్‌గూడ, జనవరి 12, ప్రభాతవార్త : పాఠశాలలో చదవుతో పాటు పండుగ పర్వదినాల ప్రత్యేకతలను విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందని శ్రీసాయిచైతన్య టెక్నో స్కూల్ కరెస్పాండెంట్ ఎమ్ శ్రీనువాస్ అన్నారు. వివేకానందనగర్ లోని పాఠశాలలో సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గంగిరెద్దులతో ఆటపాటలు, భోగిమంటలు, రంగురంగుల ముగ్గులతో అలరించారు.అనంతరం విద్యార్థులకు పండుగ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులను వెంటనే శిక్షణకు పంపాలి: అభ్యర్థులు

ఒ.యూ ఆర్ట్స్‌కాలేజ్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కానిస్టేబుల్ అభ్యర్థులు

తార్నాక, జనవరి 12 ప్రభాతవార్త: ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులను వెంటనే శిక్షణకు పంపాలని ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరూతూ శుక్రవారం ఓ.యూ ఆర్ట్స్‌కాలేజ్ ఎదుట కానిస్టేబుల్స్ కోసం ఎంపికైన పలువురు అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిద జిల్లాల నుంచి వచ్చిన పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ 2022 కానిస్టేబుల్ నోటిఫికేషన్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. కానిస్టేబుల్ పరీక్ష రాసి సెలక్ట్ అయి శిక్షణ కోసం ఎదిరి చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్‌కు ఎంపికైన అభ్యర్థులు నగేష్, చంద్రశేఖర్, శ్రీనివాస్, నీరజ్, వినయ్, ఫిరోజ్, విక్రమ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## 'నేషనల్ యూత్‌డే' సందర్భంగా 3కెవాక్

చిక్కడపల్లి, జనవరి 12 ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్.అంబేద్కర్ (బాగ్‌లింగంపల్లి) ఎన్ఎస్ఎస్.యూనిట్స్ ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతిని పురస్కరించుకుని 'నేషనల్ యూత్‌డే' సందర్భంగా 3కెవాక్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. 'మై భారత్ రోడ్డు సేఫ్టీ' అనే థీమ్‌తో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ముఖ్యఅతిథులు పాల్గొన్నారు. అంబేద్కర్ కళాశాల ప్రొగ్రామ్ ఆఫీసర్‌లు, విద్యార్థినీ, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. 3కెరన్ సచివాలయం ప్రాంగణం పరిసరాలలోని అంబేద్కర్ విగ్రహం నుంచి లుంబినీ పార్కు,నెక్లెస్‌రోడ్డు' మీదుగా నినాదాలు చేసుకుంటూ సాగాయి.

ఫంక్షన్ విల్లాలో జరిగిన నిజాం అసఫ్ జాహీ రాజవంశం ఆస్తులపై నిర్వహించిన సమావేశానికి హాజరైన నిజాం అసఫ్ జాహీ, మాజీ డీజీపీలు స్వర్ణజిత్‌సేన్, దినేష్‌రెడ్డిలు

## ఫిబ్రవరి 6, 7 తేదీలలో 'జాతీయ నృత్యోత్సవం'

**మంత్రి జూపల్లి పాల్గొనాలని ఆహ్వానం**

సైఫాబాద్, జనవరి 12 ప్రభాతవార్త: సికింద్రాబాద్‌కు చెందిన కళాకృతి నృత్యాలయ వ్యవస్థాపక ప్రిన్సిపల్ ఎం.భారతి సారధ్యంలో ఫిబ్రవరి 6, 7 తేదీలలో రవీంద్రభారతిలో యాదాద్రి నృత్యోత్సవ్ పేరిట 'జాతీయ నృత్యోత్సవం' జరగనుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా రావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును నిర్వాహకులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. 6వ తేదీ సాయంత్రం న్యూఢిల్లీకి చెందిన ప్రతిభా ప్రహ్లాద్ భరతనాట్యం, గీతానారాయణ్ కూచిపూడి, ఒడిషాకు చెందిన మల్కామ్ ఫోక్ డ్యాన్స్ ంద ప్రదర్శన ఉంటాయని, 7వ తేదీన న్యూ ఢిల్లీకి చెందిన భారతి శివాజీ మోహినీయాట్టం, తమిళనాడుకు చెందిన మాధవపెద్ది మూర్తి బృందం కూచిపూడి నాట్యం, ఒడిషాకు చెందిన సుజాత మహాపాత్రా వంటి ఉద్ధండుల ప్రదర్శనలు ఈ ఉత్సవంలో చోటుచేసుకున్నాయని వారు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ జాతీయ నృత్యోత్సవ నిర్వహణ గురుతర బాధ్యతను భుజస్కంధాలపై వేసుకున్న భారతిని అభినందించారు.

## మణికొండలో పర్యటించిన ఎమ్మెల్యే

మణికొండ మున్సిపాలిటీలోని పండెన్‌వాగును శుద్ధి చేయాలని కోరుతూ వినతిపత్రం ఇస్తున్న స్థానికులు

నార్సింగి, జనవరి 12 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పండెన్ వాగు పరిసర కాలనీల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ శుక్రవారం పర్యటించారు. గతంలో పండెన్‌వాగులో డ్రైనేజీ కలువడం, చెత్త కుళ్లిపోవడం వలన దూర్వసన వస్తుందని, దీన్ని శుద్ధి చేయాలని వివిధ కాలనీలకు చెందిన ప్రతినిధుల బృందం ఎమ్మెల్యేను కలిసి విన్నవించుకున్నారు. వారి విన్నపం మేరకు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ శుక్రవారం పర్యటించి సమస్యను కళ్లారా చూశారు. పంచవటి కాలనీ రోడ్డు నెంబర్ 10.వద్ద చెక్ డ్యాంన్‌ను నిర్మించి బూల్కాపూర్ నుంచి వస్తున్న నీటిని షేక్‌పేట్ నాలాలోకి మళ్లించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్, కమీషనర్ ఫల్గుణ్ కుమార్, ఆల్ కాలనీస్ మాజీ అధ్యక్షులు ధూళిపాళ్ల సీతారాం, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు, కౌన్సిలర్లు కావ్య, శైలజ, లక్ష్మీనారాయణ, వసంత్‌రావ్, పద్మారావ్, నవీన్ పాల్గొన్నారు.

## విద్యాభ్యాసానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో ఉంది

**బుర్రా వెంకటేశం**

తార్నాక, జనవరి 12 ప్రభాతవార్త: పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలను మార్చడానికి వారి విద్యాభ్యాసానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో ఉందని విన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల్లో చదువుతున్న విద్యార్థులకు అంతర్జాతీయ దృక్పదం, శాస్త్రీయ అధ్యయన పద్ధతులపై విస్తృత అవగాహణ కల్పించే లక్ష్యంతో ముందుకెళ్లుతున్నామని ఆయన బుర్రా వెంకటేశం పేర్కొన్నారు. అందులో భాగంగా అమెరికాలోని హార్వర్డ్ కళాశాల, ఒ.యూతో కలిసి రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రొగ్రాం ఫర్ సైంటిపికల్ ఇన్స్పైర్డ్ లీడర్ షిప్ పేరుతో చేపట్టిన కార్యక్రమం ముగింపు సమావేశానికి బుర్రా వెంకటేశం ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ హార్వర్డ్ లాంటి అత్యున్నత విద్యాసంస్థల అధ్యాపకులు ఇక్కడికి వచ్చి భోదించిడం ద్వార విద్యార్థులకు విస్తృత అవగాహణ ఏర్పడుతుందన్నారు. ఈ మేరకు హార్వర్డ్ ,ఒ.యూ అధ్యాపకులతో కూడిన బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. దీంతో సీఎం వారిని అభినందించారు.ఇలాంటి కార్యక్రమానికి ఆధిత్యమిచ్చేందుకు ఒ.యూకు అవకాశం రావడం సంతోషంగా ఉందని ఒ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా శాఖ కమీషనర్ ఎ.దేవసేన, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ,ఒ.యూ యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ. జి.మల్లేశం, ప్రొ.మంగు, డా.చలమల వెంకటేశ్వర్లు, డా.అజిమున్నీసా, డొ.కొండా నాగేశ్వర్ రావు, పి.మధన్ మోహన్, మంగారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులు అయిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

**పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొట్టిముక్కల పాండుర

## బాలుడిని ఢీకొన్న మోటార్‌సైకిల్

### క్షతగాత్రుని ఆసుపత్రికి తరలింపు

**నందిగామ,జనవరి 12, ప్రభాతవార్త :** నందిగామ మండలం మేక గూడలో శుక్రవారం మధ్యాహ్నం మోటార్ సైకిల్ ఢీకొన్ని ప్రమాదంలో ఆపీజ్ (6) బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడు రోడ్డు దాటుతుండగా మితిమీరిన వేగంతో నిర్లక్ష్యంగా వచ్చిన మోటార్ సైకిల్ బాలుడిని ఢీకొట్టింది. ఈప్రమాదంలో బాలుడి తలకు కాళ్లకు తీవ్రగాయాలై కుప్పకూలిపోవడంతో కుటుంబీకులు హుటాహుటిన చికిత్స నిమిత్తం షాద్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘనపై నందిగామ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మోటార్ సైకిల్ లిస్ట్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం చోటు చేసుకుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## మామిడిపల్లిలో అయోధ్య అక్షింతల శోభాయాత్ర

### వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీవైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి

అయోధ్య అక్షింతల పంపిణీలో మాజీ జడ్పీవైస్‌చైర్మన్ నవీన్‌కుమార్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు

**నందిగామ,జనవరి 12, ప్రభాతవార్త :** నందిగామ మండలంలో మొదల్లగూడ మంచన్ పాడు గ్రామాలలో శుక్రవారం ఆయోధ్య శ్రీరాముడి అక్షింతలతో అత్యంత భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యమ్రానికి ముఖ్య అతిధిగా ఉమ్మడి మండలాల మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నాగరకుంట నవీన్‌రెడ్డి హాజరయ్యారు. మామిడికుంటలో ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం అయోధ్య అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామాలలో తిరిగి అయోధ్య అక్షింతలను ఇంటింటికి తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొదలగూడ సర్పంచ్ ఎన్ఉమా ప్రవీన్‌రెడ్డి, మామిడిపల్లి ఎంపిటిసి కాట్న మాధవి రవీందర్, మామిడిపల్లి సర్పంచ్ కవితాశ్రీను ఉపసర్పంచ్ హనుమంత్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ, మొదలగూడ ఉపసర్పంచ్ సోఫియా షఫీ, వార్డు సభ్యులు శ్రీను అబ్బాస్ రాజు శ్రీరామ్ సునీత భాగ్యమ్మ గ్రామపెద్దలు దామోదర్‌రెడ్డి, ఏ రామచంద్రయ్య కోరే రాజు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ హితం కోసం యువత పాటుపడాలి

రక్తదానం చేస్తున్న కమిషనర్ శ్యాంసుందర్

**ఆమనగల్లు, జనవరి12, ప్రభాతవార్త:** దేశ భవిష్యత్తు యువకులపైనే ఆధారపడి ఉంటుందని, సమాజాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని పలువురులు అన్నారు. సన్మార్గంలో ముందుకు సాగుతూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని ఆమనగల్లు ఏబీవీపీశాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఆమనగల్లు పట్టణంలోని గాంధీచౌక్ వద్ద ఏర్పాటు చేశారు. శిబిరానికి మంచి స్పందన వచ్చింది. 100మందికి పైగా శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కమీషనర్ శ్యాంసుందర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బల్‌రాంనాయక్, గ్రేటర్ హైదరాబాద్ ఏబివిపి ప్రముఖ్ రామకృష్ణ, రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ కందడి శ్రీరామ్, కార్యవర్గ సభ్యులు గోరటి భరత్, పాపిశెట్టి రాము ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. నిపుణుల పర్యవేక్షణలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు శిబిరాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి పురుగుల శివ, రేవంత్, లండం మల్లేశ్, కొట్ర సురేష్, మొక్తాల సాయి, మల్లేశ్, అంజీ, సురేష్, శివాచారి, సుమన్‌నాయక్, తరుణ్‌నాయక్, బద్రునాయక్, శ్రీకాంత్‌సింగ్, గోరటి నర్సింహ్మా, బైకని శ్రీశైలంయాదవ్, మొక్తాల వెంకటయ్య, ఎర్రవోలు మహేశ్, ముక్కెరి ప్రవీణ్, వరికుప్పల శ్రీను, వడ్డె రాజు, విజయ్ తదితరులు ఉన్నారు.

## వడ్డె ఓబన్న స్ఫూర్తితో వడ్డెర హక్కులను సాధించుకోవాలి

**యాచారం జనవరి12,ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తితో వడ్డెర వృత్తిదారులు హక్కులు సాధించుకోవాలని పలువురు పేర్కొన్నారు.యాచారం మండల పరిధిలోని మల్కీజ్ గూడ గ్రామంలో దేరంగుల పాండు ఆధ్వర్యంలో ఓబన్న 217 జయంతిని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వడ్డెర వృత్తిదారులు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ హాజరై ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఓబన్న చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారులు సంఘం నాయకులు గెండెల్లి రామకృష్ణ,కప్పాటి శ్రీకాంత్,గుండెల్లి మల్లేష్ మాజీ సర్పంచ్ ,దేరంగుల పాండు,గుండెల్లి నందీశ్వర్,కప్పాటి స్వామి,దేరంగుల స్వామి,దేరంగుల పాండు,విజయ్,వల్లపు రవీచందర్,దంతే ,శంకరయ్య,శ్రీశైలం,వెంకటేష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోలాసాన్ని ఇస్తాయి

ఎస్ఐ వెంకటనారాయణకు పుష్పగుచ్చాలు అందజేస్తున్న బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి

**యాచారం జనవరి12,ప్రభాతవార్త :** క్రీడాలతో శారీర ధారుఢ్యం ,మానసిక ఉల్లాసాన్ని పెంచుకోవచ్చుని యాచారం ఎస్ఐ వెంకట్ నారాయణ,బిఎన్ర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్‌పిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ని ఎస్ఐ వెంకట్ నారాయణ,ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....క్రీడాలతో మానసిక ఉల్లాసం శరీర దారుఢ్యం పెంపొందించుకోవచ్చని అన్నారు. జపాల ,యాదగిరి ,తెలుగమల రవి,భూపతి,రామకృష్ణ,సామ మల్లేష్,నూకం కృష్ణ, కొండాపురం కృష్ణ, పగిల వెంకటేష్,ఆర్గనైజర్స్ ,కాశినాదం,హెచ్ రామకృష్ణ, పంది భరత్,కానిస్టేబుల్ గోరటి సత్యనారాయణపాల్గొన్నారు.

## సంక్రాంతికి వెళ్లేవారు ఇండ్లపై జాగ్రత్త తిసుకోవాలి : ఎస్ఐ

**పూడూరు, జనవరి 12, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగకు గ్రామాలకు వెళ్లేవారు తమ ఇండ్లకు తాళాలు వేసి వస్తువులను జాగ్రత్త పరుచుకోవాలని చెన్‌గోముల్ ఎస్ఐ గిరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంట్లో విలువైన వస్తువులతో పాటు నగదు,బంగారు,వెండి ఆభరణాలు పెట్టకుడదని,బ్యాంక్ లాకర్లలో ఉంచాలని సూచించారు. ఇంటినుండి వెళ్లే సమయంలో చుట్టు పక్కల ఇండ్లవారికి సమాచారం ఇచ్చి ఇంటివైపు నిఘా ఉంచాలని చెప్పి వెళ్లాలన్నారు.

వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే

వివేకానందుని విగ్రహానికి పూలమాలలు శుభప్రద్‌పటేల్

వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెవైఎం నాయకులు

వివేకానంద విగ్రహం ఎదుట నివాళులు అర్పిస్తున్న ప్రముఖులు

# వివేకానందుడు యువతకు మార్గదర్శి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**తాండూరు, జనవరి 12, ప్రభాతవార్త :** యువతరానికి మార్గదర్శకుడు స్వామి వివేకానందుడని, ప్రతి యువత ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే బుయ్యని బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. తాండూరులో పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వివేకానందుని విగ్రహం వద్ద వివేక్ సేవాసమితి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొని వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ సంస్కృతీ సాంప్రదాయాలను ప్రపంచానికి చాటిచేప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడని, యువతను జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి అమోఘమని కొనియాడారు. స్వామి వివేకానందుని స్ఫూర్తితో యువత సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, ఉత్తంచంద్, మురళీకృష్ణగౌడ్, పట్లోళ్ల నర్సింలు, పట్లోళ్ల బాల్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### యువత సమాజ సేవలో ముందుండాలి

**తాండూరు, జనవరి 12, ప్రభాతవార్త :** యువత సమాజ సేవలో ముందుండాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి వేడుకలను తాండూరులో ఘనంగా నిర్వహించారు. తాండూరులో పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వివేకానందుని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ పాల్గొని వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజన్‌గౌడ్, వివేక్ సేవా సమితి ప్రతినిధులు వీరభద్రప్ప, ట్రస్ట్ సభ్యులు శ్రీశైలం, బాను, హరీష్, నరేష్, అఖిల్, చావూస్, బాలు, నర్సింలు, శేఖర్, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

### వివేకానంద వాక్కులు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే

**మొయినాబాద్, జనవరి 12 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద వాక్కులు యువతకు ఎంతో స్ఫూర్తిదా యకమని, నిరంతరం కృషితో ఉన్నత శిఖరాలకు ఎదగాలని వివేకానంద అప్పట్లోనే ఎన్నో వేదికలపై బోధించారని చేవెళ్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి భీమ్‌భరత్ అన్నారు. స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామంలోని ఆయన విగ్రహానికి శుక్రవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి భీమ్ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వివేకానందకు నివాళులర్పించారు.గ్రామ పెద్దలు ముదిగొండ రవియాదవ్, పార్టీ సీనియర్ నాయకులు పైలు శ్రీనివాస్, బాబురావు, గ్రామ అధ్యక్షుడు రమేష్, శాంతియువ జనసంఘం అధ్యక్షుడు నరేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కంజర్ల శేఖర్, నాయకులు షాబాద్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో స్వామి వివేకానంద విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు బుర్రకాయల నరేష్, ఉపాధ్యక్షుడు రోహిత్, ప్రధాన కార్యదర్శి వినయ్ గౌడ్,సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

### స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో..

**పరిగి,జనవరి 12, ప్రభాతవార్త :** పరిగి మున్సిపల్ పరిధిలోని 15 వార్డులో స్వామి వివేకానంద 161వ జయంతి ఉత్సవాలు స్వామి వివేకానంద యువనజ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామివివేకానంద విగ్రహానికి పులువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘం నాయకులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, పరిగి ఎంఈవో హరిచందర్, బిజెపి కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు బూనేటి మారుతి కిరణ్, వికారాబాద్ జేఏసి చైర్మన్ ముకుంద నాగేశ్వర్, స్వామి వివేకానంద యువజనసంఘం అధ్యక్షుడు కె.శ్రీ శైలం, ఉపాధ్యక్షుడు కె అనిల్ కుమార్ కె.రమేష్, నాయకులు చంద్రమోహన్,దోమ శ్రీశైలం ఉపాధ్యాయ సంఘాల నాయకులు అమరనాథ్, శ్రీశైలం, శ్రీనివాస్, వెంకటయ్య, వెంకటేష్, సాయిబాబా, బస్వరాజ్ వివిధ పార్టీల నాయకులు శ్రీశైలం, పెంటయ్య గుప్తా, ఆంజనే యులు, దొమ రమేష్, వెంకటేష్, వంశీ, నరేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### కోట్‌పల్లి మండల కేంద్రంలో..

**కోట్‌పల్లి,జనవరి 12, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పతాంగెపాండు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు,

### వివేకానందుడి జీవితం స్ఫూర్తిదాయకం

**ఆమనగల్లు, జనవరి12, ప్రభాతవార్త:** సమాజ స్థాపన కోసం స్వామి వివేకానంద చూపిన భావి తరాలకు సూర్తిదాయకమని మున్సిపాలిటీ కమీషనర్ శ్యాంసుందర్ అన్నారు. స్వామి వివేకానంద ప్రవచనాలు ప్రపంచ స్థాయిలో కీర్తించబడుతున్నాయని ఆయన వివరించారు. ఏబీవీపీ ఆధర్వంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కమీషనర్ శ్యాంసుందర్, ఎస్సై బల్‌రాంనాయక్, చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కమీషనర్ శ్యాంసుందర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బల్‌రాంనాయక్, గ్రేటర్ హైదరాబాద్ ఏబివిపి ప్రముఖ్ రామకృష్ణ, రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ కందడి శ్రీరామ్, కార్యవర్గ సభ్యులు గోరటి భరత్, పాపిశెట్టి రాముతోపాటు పలువురులు పాల్గొని పట్టణంలోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏబీవీపీ నగర కార్యదర్శి పురుగుల శివ, రేవంత్, లండం మల్లేశ్, కొట్ర సురేష్, మొక్తాల సాయి, మల్లేశ్, అంజీ, సురేష్, శివాచారి, సుమన్‌నాయక్, తరుణ్‌నాయక్, బద్రునాయక్, శ్రీకాంత్‌సింగ్, గోరటి నర్సింహ్మా, బైకని శ్రీశైలంయాదవ్, మొక్తాల వెంకటయ్య, ఎర్రవోలు మహేశ్, ముక్కెరి ప్రవీణ్, వరికుప్పల శ్రీను, వడ్డె రాజు, విజయ్ తదితరులు ఉన్నారు.

### యాచారం మండలకేంద్రంలో..

**యాచారం జనవరి12,ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంలో బిజెవైఎం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల శ్రీశైలం,బిజెపి జిల్లా నాయకుడు ముంత జంగయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శాంత కుమార్,బిజెవైఎం మండల అధ్యక్షుడు నాగరాజు,బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ పాల్గొన్నారు.

### యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకనందుడు

**పెద్దేముల్, జనవరి 12, ప్రభాతవార్త:** యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకనందా అని వివేకనందా యువజన సంఘం అధ్యక్షుడు కోహీర్ గోపాలక్రిష్ణ అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలో శుక్రవారం స్వామి వివేకనందా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలక్రిష్ణ మాట్లాడుతూ యువత స్వామి వివేకనంద చూపించిన మార్గంలో నడవాలని, ఆదర్శ జీవనాన్ని గడపాలంటే వివేకనందుడిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. మాజీ అధ్యక్షుడు డివై నర్సిములు, సభ్యులు ఫయాజ్, సి.పాండు, రంగయ్య, డివై ప్రసాద్, యూసుప్‌ఖాన్, బంగ్ల రఘు, యాదయ్యగౌడ్, బాల్‌రెడ్డి, రాఘవేందర్, జమీల్, సాయులు, చిన్నా, కానిస్టేబుల్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాల్లో..

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాల్లో స్వామి వివేకానంద స్వామి జయంతి శుక్రవారం ఘనంగా జరిగాయి. మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్ గ్రామాల్లో స్వామి వివేకానంద విగ్రహానికి స్థానిక నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అవుశాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ వై. కావేరి, ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, నాయకులు డొంకెని బిక్షపతి గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కొలిచెలిమే వీరేశం, కవాడి కుశల వరెడ్డి, నాయకులు ఉప్పాల నాగరాజు, పి.శ్యామ్, అంకుశాపూర్‌లో బొబ్బలి సాయినాథ్ రెడ్డి, స్వామి వివేకానంద అసోసియేషన్ అధ్యక్షుడు వై.రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**మేడ్చల్, జనవరి 12. ప్రభాతవార్త ః** స్వామి వివేకానంద జయంతిని మేడ్చల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో వివేకానంద విగ్రహ ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న వివేకానంద విగ్రహం వద్ద వేడుకలను పెద్ద ఎత్తున జరిపారు. ఈ సందర్భంగా ఉదయం వేడుకలు జరిపిన అనంతరం కమిటి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయసాధనకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాని ఆయన సూచించారు.కమిటి అధ్యక్షుడు మల్లికార్జున్ స్వామి, సభ్యులు లక్ష్మణ్, రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

అదే విదంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని మైసమ్మగూడలో, మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, వివిద పార్టీల నాయకులు జయంతి వేడుకలు జరిపి వివేకానంద విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### వివేకానంద ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలి

**పూడూరు, జనవరి 12, ప్రభాతవార్త :** స్వామి వివేకానంద ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,ఫిలిం సెన్సార్‌బోర్డు సభ్యుడు మల్లేశం పేర్కొన్నారు.స్వామి వివేకానంద 161వ జయంతీ సందర్భంగా శుక్రవారం పూడూరు మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు.మాజీ సర్పంచ్ లక్ష్మయ్య,వివిధ పార్టీల నాయకులు అనంతరాములు, వెంకట్‌రెడ్డి, పాండు,రాంచెంద్రి, సుభాన్, సత్యనారాయణ, భాష నాయక్,కిరణ్,రాజు,కృష్ణ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### కుల్కచర్లలో..

**కుల్కచర్ల; జనవరి12 ;ప్రభాతవార్త;** యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలోవివేకానందవివేకానంద విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి,మార్కెట్ కమిటి చైర్మన్ బృంగి హరికృష్ణ,రైస్‌మిల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుసని శ్రీధర్‌రెడ్డి,మాజి సర్పంచ్ జోగు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు,బిజేపి మండల పార్టి అధ్యక్షుడుగాదె మహిపాల్ ముదిరాజ్,ఎంపిటిసి చెలి మిల్ల ఆనందం, గౌడ సంఘం అధ్యక్షుడు మాలె కృష్ణయ్య,జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి, సిఆర్‌పి గాంగ్య నాయక్,భారత్‌గ్యాస్ కాంగారి ఆంజనేయులు,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరి వెంకటేష్, ముదిరాజ్ సంఘం తాలూకా ట్రెజరర్ కాటన్‌పల్లి మహిపాల్, కిసాన్ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏదుల సంతోష్ కుమార్,కాంగ్రెస్ పార్టి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీను,నాగని వెంకట్‌రాములు,బృంగి శ్రీశైలం,ఎస్సి మోర్చా జిల్లా ప్రదాన కార్యదర్శి సంఘెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### స్వామి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో..

**కొండుర్గు, జనవరి 12, (ప్రభాతవార్త) :** స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కొండుర్గులోని ఛత్రపతి శివాజీ విగ్రహం దగ్గర స్థానిక స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతమైన మహనీయుడని వక్తలు కొనియాడారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పటేల్‌రాజేష్, వివిఎన్ సమితి అధ్యక్షులు పేరుమళ్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు సున్నాల శివశంకర్‌తో పాటు సభ్యులు యాదగిరి నరేందర్, లింగయ్య, యా దయ్య, రవికుమార్, వివిధ పార్టీల నాయకులు, బోయ శంకర్, పెద్ది శ్రీనివాస్ గుప్త, పవన్‌కళ్యాణ్, మొద్దు వంశీ, కిరణ్, మహేష్, సీలం నవీన్, వడ్ల రాఘవేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గంగన్నగూడెంలో వీవీ సేవా సమితి గ్రామశాఖ అధ్యక్షుడు రాజుయాదవ్, ఆధ్వర్యంలో వివేకానంద స్వామి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచి చిట్టం లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడారు.నాయకులు, సత్యనారాయణరెడ్డి, నవాజ్‌రెడ్డి, శీలం యాదయ్య, చిన్నయ్య, విజయ్, అంజయ్య, సంజీవరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### కొడంగల్‌లో..

**కొడంగల్,జనవరి 12ప్రభాతవార్త** స్వామి వివేకానంద 161వ జయంతి వేడకలను కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని చిట్లపల్లి గ్రామంలో యువకులు ఘనంగా నిర్వహించారు.వివేకానంద జయంతిని పురస్కరించుకొని కొడంగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు. అలాగే మండల పరిధిలోని చిట్లపల్లి గ్రామంలో భారతీయ జనతాపార్టీ అద్వర్యంలో జయంతి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రదాన కార్యదర్శి కకరాటే శ్రీనివాస్ గ్రామస్థులు కుమ్మరి హరీశ్వర్‌రెడ్డి, కుమ్మరి ప్రకాష్,ప్రభాకర్‌గౌడ్ వివేకానంద చి త్రపటానికి పూ లమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు. హర్ష గౌడ్, కె.నరేష్‌గౌడ్,రవిగౌడ్,వెంకటయ్య,బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాల లువేసి నివాళులర్పించిన చేవెళ్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి భీమ్‌భరత్

స్వామి వివేకానంద స్వామి జయంతి వేడుకలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాండు, యువజన సంఘం నాయకులు

పెద్దేముల్‌లో స్వామి వివేకానంద జయంతిలో పాల్గొన్న దృశ్యం

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

మేడ్చల్‌లో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

వివేకానందకు నివాళులు అర్పిస్తున్న నాయకులు

కొండుర్గులో వివేకానంద స్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ : ప్రిన్సిపల్

**వికారాబాద్,జనవరి 12, ప్రభాతవార్త:** పూడూరు మండలం ఆదర్శ పాఠశాలలో 2024-25 సంవత్సరానికి గాను 6వ తరగతి ప్రవేశాలకు, 7 నుంచి 10వ తరగతిలో ఖాళీ సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 7వ తేదీన నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ పి.శ్రీదేవి తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 12వ తేదీ నుంచి ఫిబ్రవరి 22వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తెలి పారు. ఏప్రిల్ 7వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 6వ తరగతి ప్రవేశ పరీక్ష, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7 నుంచి 10వ తరగతులకు సంబంధించి ప్రవేశ పరీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

## యాచారంలో చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**యాచారం జనవరి12,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేద ప్రజలను గుర్తించి సంక్షేమ పథకాల అందించేందుకు కృషి చేస్తా మని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం యాచారం మండల పరిషత్ ప్రాంగణం లోని తాహసీ ల్దార్ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షా దీము బారాక్ చెక్కులను తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి,ఎంపిపి కొప్పు సుకన్య భాష ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ....కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సంక్షేమ జరుగుతుందని అన్నారు.ఇతర పార్టీల వారిని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకునేది లేదని అధికారం లేకపోయిన ఎన్నో ఇబ్బం దులు ఎదుర్కొంటూ కార్యకర్తలే పార్టీని అధికారంలోకి తీసుకురా వడానికి కృషి చేశారని పార్టీకి బలం కార్యకర్తలే అన్నారు.ఎన్నికల్లో వ్యతిరేకంగా పనిచేసిన వారిని పార్టీలో చేర్చుకునేది లేదని కార్య కర్తలు ఎవ్వరూ కూడా దిగులు చెందవద్దని భరోసా కల్పించారు. ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధంచేయండి

**అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే ప్రారంభించాలి**

**మున్సిపల్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**తాండూరు, జనవరి 12, ప్రభాతవార్త :** తాండూరు పట్టణాభి వృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి ము న్సిపల్ అధికారులను అదేశించారు. మున్సిపల్ పరిధిలో అసం పూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని సూ చించారు. శుక్రవారం తాండూరు మున్సిపల్ అభివృద్ధిపై స్థానిక నాయకులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ పరిధి లోని 36 వార్డులలో ఉన్న సమస్యలపై. భవిష్య త్తులో చేయాల్సిన అభివృద్ధి పనులపై స్థానిక నాయకులతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి అధికారులతో మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలని నెలకొన్న సమస్యలు, చేప ట్టాల్సిన అభివృద్ధి పనులపై నివేధిక తయారు చేయాలని తెలిపారు. వార్డులలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే ప్రారం భించాలని సూచించారు. వార్డులలో సీసీ రోడ్లు, మురుగు కాల్వలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను అదేశించారు. మున్సిపల్ అధికారులు, నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

అపూర్వ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**తాండూరు, జనవరి 12, ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలోని విద్యాభారతి స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఘనం గా జరుపుకొన్నారు. 2001- 2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం తాండూరు పట్టణంలోని దుర్గా గ్రాండ్ హోటల్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆనా టి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పాఠశాలలో చదివిన నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ అపూర్వ సమ్మేళనం కార్య క్రమానికి పూర్వ విద్యార్థులంతా పెద్ద ఎత్తునతరలి వచ్చారు. తమకు విద్యాబోధన చేసిన అధ్యాపకులకు పాద పూజలు చేసి జ్ఞాపి కలను అందజేస్తూ ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులంతా వివిద హోదాల్లో స్థిరపడి కొన్ని సంవత్సరాల తరువాత చదువు కున్న పాఠశాలలోని మదురక్షణాలు, నాటి జ్ఞాపకాలను నెమరేసుకుని ఆనం దంగా గడిపారు. పాఠశాల ఉపా ధ్యాయులు ప్రభులింగం, నారా యణగౌడ్, శ్రీనివాస్, భాస్కర్, ఉదయ్‌కుమార్, హనుమంతు, అం తారం లలిత, గంగమ్మ, శివ లీల, స్వరూప, గీత, ఉమా, చంద్రకళ, శశిరేఖ, పాఠశాలలో పనిచేసిన ఆయా బసమ్మ. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకుంఠధామాల్లో వసతుల కల్పనకు కృషి: చైర్మన్

వైకుంఠధామాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ కొండల్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12, ప్రభాత వార్త:** మున్సిపల్ పరిధి లోని పలు వార్డుల్లోని వైకుంఠధామాల్లో ప్రజలకు అవసరమైన సదు పాయాలు కల్పిస్తున్నామని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, లక్ష్మీనర్సింహ స్వా మి కాలనీ, యంనంపేట్, నారపల్లి తదితర చోట్ల గల వైకుం ఠధామాలను చైర్మన్ కొండల్ రెడ్డి కమిషనర్ పి. వేమనరెడ్డితో కలిసి పరిశీలించారు. వైకుంఠదామాల్లో అవసరమైన మేరకు సీసీ రోడ్లు, నీటి సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. చైర్మన్ బి. కొండల్ రెడ్డి, కమిషనర్ పి. వేమనరెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సుర్వీ రవీందర్, ఏఈ. నరేశ్, నాయ కులునర్రి కాశయ్య, ఎ. నర్సింహ, సామల బుచ్చిరెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్ తదివతరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

**శామీర్‌పేట, జనవరి 12, ప్రభాతవార్త**

దేవరయాంజాల్‌లోని సెంట్ మేరీస్ స్కూల్‌లో విద్యార్థులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థినిలకు ముగ్గుల పోటీ లు నిర్వహించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లోని సెయింట్ మేరీస్ స్కూల్‌లో విద్యార్థులకు ముగ్గుల పోటీల కార్యక్రమం జరిగింది. విద్యార్థులు పోటా పోటీగ రంగురంగులతో ముగ్గులను వేసి అందరిని ఆకట్టుకున్నారు.ఆ స్కూల్ కరస్పాండెంట్,ప్రిన్సిపల్ నీరజ,మైకెల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గంగిరెద్దు విన్యాసంతో విద్యార్థులు

## సంప్రదాయాలకు పుట్టినిల్లు తెలంగాణ

**కెవిసిఎస్‌లో అట్టహాసంగా సంక్రాంతి వేడుకలు**

**తాండూరు, జనవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పుట్టి నిల్లు అని తాండూరు పట్టణంలోని క్రిష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, డైరెక్టర్ సతీష్‌లు అన్నారు. శుక్రవారం పాఠశాలలో సంక్రాంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పాఠశాలలో రంగవల్లి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో రంగు రంగుల రంగవల్లులతో, ముచ్చటైన గొబ్బమ్మలతో ఆలంకరించి ఆట, పాటలతో సంక్రాంతి సందడి చేశారు. గాలి పటాలను ఎగురవేస్తు ఆకాశంలో హరివిల్లును పంచారు. నృత్య ప్రదర్శన, గంగిరెద్దుల విన్యాసం ఆహుతులను ఆకట్టుకుంది. రంగురంగుల ముగ్గులు వేసి అబ్బుర పరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, డైరెక్టర్ సతీష్‌లు విద్యార్థులకు సంక్రాంతి పండగ గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు అని, సంక్రాంతి సంబురాలు పాఠశాలలో ఇంత అట్టహాసంగా జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బోగి మంటలను ఏర్పాటు చేసి హరిదాసు నృత్యం, కోలాటంతో సందడి చేస్తూ ముగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గ్రామాలకు చేరుకున్న అయోధ్య రాములోరి అక్షింతలు

అక్షింతలతో సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి,భక్తులు

**మాడ్గుల,జనవరి08,ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి గ్రామాకి అయోధ్య రామమందిరం నుండి ప్రతి గ్రామానికి అక్షింతలు అందించాలని భావించిన ట్రస్టు సభ్యులు శుక్రవారం మండలంలోని కొల్కులపల్లి చేరుకున్నాయి.ఈ కార్యక్రమాని గ్రామనాయకులు వేద పండితులు మంత్రోచ్చరణంలో అక్షింతలను గ్రామానికి తీసుకొచారు.రామభక్తులు భజనతో ఆలయానికి చేరుకున్నారు.అనంతరం గ్రామ ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డిలు గ్రామం లోని ప్రతి గడప గడపకు అందజేశారు.పంజుగుల వెంకన్న,మట్ట యాదయ్య,మన్న ఆశోక్,సురిగి శేకర్ తదితరుల్లు పాల్గొన్నారు.

## పంటల సాగులో అధికారుల సలహాలు తీసుకోవాలి

**-జిల్లా వ్యవసాయాధికారి గోపాల్**

**కొడంగల్,జనవరి 12ప్రభాతవార్త** పంటల సాగులో రైతులు వ్యవసాయాధికారుల సలహాలు,సూచనలు తీసుకోవడం శ్రేయస్కరమని జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ అన్నారు.శుక్రవారం కొడంగల్ మండల పరిధిలోని పెద్దనందిగామ గ్రామంలో జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ పంట నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా వరి నారుమడి పెంపకం గురించి రైతులకు పలు సలహాలు,సూచనలు చేశారు.పంటల సాగు విధానంలో వ్యవసాయాధికారుల సలహాలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏఈఓ పావని,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దైవాలగూడలో ఘనంగా శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని నిర్వహిస్తున్న వేద పండితులు

**షాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం మండల పరిధిలోని దైవాలగూడ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య స్వామివారి కళ్యాణం ఘనంగా జరిగింది. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వర స్వామి లడ్డును వేలంలో ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య రూ.లక్ష28వేలకు కైవసం చేసుకున్నారు. ఈసందర్భంగా కుమ్మరి చెన్నయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో నేషనల్ యూత్ డే వేడుకలు

వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో నేషనల్ యూత్ డేలో పాల్గొన్న జిల్లా యువజన, క్రీడల అధికారి బి.బలరామరావు, కౌన్సిలర్ కె.ఉమఅంజనేయులు,సర్టిఫికెట్స్ అందుకున్న విద్యార్థులు, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 12, ప్రభాతవార్త**

జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో దేవరయాంజాల్‌లో ఉన్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగ నేషనల్ యూత్ డే 2024 కార్యక్రమం ఘనం జరిగింది. శుక్రవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో ఉన్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ ముగ్గుల పోటీలు, ఇతర పోటీ కార్యక్రమాలను నిర్వహించారు.పాల్గొన్న వారికి విజేతలకు సర్టిఫికెట్స్,బహుమతులను ప్రధానం చేశారు. జిల్లా యువజన, క్రీడల అధికారి బి.బలరామరావు జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు.అనంతరం రాష్ట్ర స్థాయిలో యువజన ఉత్సవాలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులను విజేతలకు ప్రధానం చేశారు. స్థానిక కౌన్సిలర్ కె.ఉమఅంజనేయులు, నేషనల్ యూత్ అవార్డు గ్రహీత సుధా, కేంద్రం ఇన్‌చార్జి జానకిరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

**శామీర్‌పేట ఉమ్మడి మండలంలో..**

శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగ ఆయన విగ్రహాలకు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువ కులు, అధికారులు పాల్గొని పూలదండలు వేసి ఆయన సేవలను కొనియాడారు. స్వా మి వివేకానంద సేవలను, ఆయన స్ఫూర్తి, మార్గదర్శకాలు భవిషత్ తరాలకు నాంది అని పలువురు స్మరించి, స్వామి వివేకానంద మహనీయుడని, యువతకు స్పూ ర్తినిచ్చిన గొప్ప వక్త అని మార్గదర్శకులని కొనియాడారు.

సమావేశంలో మాట్లాడుతున్న కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

## కొడంగల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**-అవకాశాల సద్వినియోగంతో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి**

**-కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి**

**కొడంగల్,జనవరి 12ప్రభాతవార్త** కొడంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటి(కడా)ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిలు అన్నారు.శుక్రవారం పట్టణంలోని మహిళా సమాఖ్య భవనంలో మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజాప్ర తినిధులతో సమావేశం నిర్వహించారు.సమగ్ర అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులు తీసుకోవాల్సిన నిర్ణయాల గురించి సమావేశంలో చర్చించారు.కొడంగల్ అభివృద్ధికి సంభందించి అన్ని పార్టీల నాయకులు పాల్గొని వారి అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ప్రతే్యకాధికారి వెంకట్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిలు మాట్లాడుతు మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చేర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి,వైస్‌చేర్మెన్ ఉషారాజేందర్, పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,కాంగ్రెస్ నాయకులు నందారం ప్రశాంత్, ఎండీ. యుసుఫ్,కృష్ణంరాజు,బీజేపీ నాయకులు పున్నంచంద్ లాహో టీ,సీపీఐ నాయకులు ఇందనూర్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ వాలీబాల్ పోటీలను విజయవంతం చేయండి

**బొంరాస్‌పేట్,జనవరి12,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం చౌదర్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రా ంతి పండుగ సందర్భంగా జనవరి 13వ తేది నుండి 15 వ తేది వరకు కబడ్డీ వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని అసక్తి గల క్రీడకారులు పాల్గోనాలని నిర్వహకు లు కోరారు.టీమ్ పేర్లను జనవరి 13వ తేది సాయంత్రం 5గంటలలోపు నమోదు చేసుకోవాలన్నారు.ఒక టీంలో ఆడిన క్రీడాకారుడు మరోక టీంలో ఆడకూడదని,క్రీడాకారులకు ఏలాంటి ప్రమాదం జరిగిన నిర్వహకులకు ఏలాంటి సంబంధంలేదని అన్నారు.ఉదయం 9గంటల నుండి 6గంటల వరకు మ్యాచ్‌లను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. మొదటి బహుమతిగా 15వేలు,రెండవ బహుమతిగా 10వేల రూపాయాలను అందించడం జరుగుతుందని వారు తెలిపారు.ఎంట్రీ ఫీజ్ 6వందల రూపాయాలు చెల్లించి టీం పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వహ కులు, గ్రామయువకులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా తెలంగాణా విద్యావంతుల వేదిక

**-బట్టలు,పండుగ సామాగ్రి పంపిణీ.. ఆసరా లేని కుటుంబాలకు ఆర్థిక సాయం**

**-టీవీవీ రాష్ట్రష కార్యదర్శి రవీందర్‌గౌడ్**

అనాధ పిల్లలకు దుస్తులను పంపిణీ చేస్తున్న టీవీవీ రాష్ట్ర కార్యదర్శి

**కొడంగల్,జనవరి 12ప్రభాతవార్త** అనాధ పిల్లలకు అండగా తెలంగాణా విద్యావంతుల వేదిక నిలుస్తుందని తెలంగాణా విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీం దర్‌గౌడ్,వికారాబాద్ జిల్లా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్‌లు అన్నారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధిలోని ఆరుగురు అనాధ పిల్లలకు బట్టలు,పండుగ సామాగ్రిని పంపిణీ చేశారు.డాక్టర్ రవీంద్రయాదవ్ తనవంతు సహాయంగా రూ.20వేల నగదును అందజేస్తు మానవత్వాన్ని చాటుకున్నారు.అనంతరం శ్రీరామకృష్ణ సేవా సమితి అద్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు.వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు.ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్రయాదవ్ మాట్లాడుతు స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని కోరారు.యువత చెడు మార్గంలో వెళ్ళకుండా సమాజానికి ఉపయోగపడాలన్నారు. సమావేశంలో టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ మాట్లాడుతు తల్లిదండ్రులను కోల్పోయిన అభాగ్యులకు తెలంగాణా విద్యావంతుల వేదిక అండగా నిలుస్తుందన్నారు.మండల పరిధిలోని టేకుల్‌కోడ్,కొడంగల్ తదితర గ్రామాలకు చెందిన ఆరుగురు చిన్నారులకు బట్టలు,పండుగ సామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణాకర్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో షాబాద్‌లో ముగ్గుల పోటీలు

విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న నాయకులు

**షాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థినీలు ఎంతో ఆసక్తిగా, ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీం భరత్ సతీమణి జ్యోతి పాల్గొన్నారు. నిర్వాహకులు ఎర్రవల్లి సర్పంచ్ అనితాసురేందర్‌రెడ్డి, షాబాద్ సర్పంచ్ సుబ్రహ్మణ్యేశ్వరీ, పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు పల్లాటి అశ్విని, తమ్మలి నాగమణి తదితరులు విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించి ముగ్గులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని ఎంపిక చేశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పాల్గొన్న అందరికి మెమోంటోలు అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు తమ్మలి రవీందర్, మంగలి కుమార్, శ్రీను, కృష్ణ, గౌరీ ఉన్నారు.

## పల్లెయేటీవ్ కేర్ సెంటర్ సేవలపై మరింత అవగాహన అవసరం

**డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి**

**శామీర్‌పేట, జనవరి 12, ప్రభాతవార్త** దేవరయాంజాల్ గ్రామ సమీపంలో ఉన్న పల్లెయేటీవ్ కేర్ సర్వీసెస్ సెంటర్‌ను మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి సందర్శించి రోగులతో మాట్లాడి ఆరోగ్య సేవల గురించి ఆడిగి తెలుసుకున్నారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో ఉన్న పల్లెయేటీవ్ కేర్ సర్వీసెస్ సెంటర్‌ను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి మా ట్లాడుతూ నేటి సమాజంలో పల్లెయేటీవ్ కేర్ సర్వీసెస్ సేవలపై మరింత అవగాహన అవసరమని, ఈ సెంటర్‌కు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. ప్రజల్లో మరింత అవగాహన అవసరమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగ ఆహా రపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు అవసరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగ అన్ని జిల్లా వైద్య కేంద్రాలకు అనుబంధంగ పెల్లి అతివే కేర్ సర్వీసెస్‌ను అందిస్తున్నామని వీటిని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. మిగతా వ్యాధులకు బిన్నంగ పల్లెయేటీవ్ కేర్ సర్వీసెస్ సంబంధించి కమ్యూనిటీ శిభిరాలు మరింతగ దోహదప డుతాయన్నారు. దీనిలో ఈ కేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్వాద్, తో పాటు గిరికాంత్, మాత్య, రాపర్తి రమేశ్, వినయ్‌కుమార్, సిస్టర్ ధీనా తదితరులు పాల్గొన్నారు.

పల్లెయేటీవ్ కేర్ సర్వీసెస్ సెంటర్‌ను సందర్శించిన మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి సందర్శించి రోగులతో మాట్లాడుతున్న దృశ్యం

దొంగ ఓట్లను తొలగించాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన మీర్జాగూడ గ్రామానికి చెందిన కోటా రాజు గౌడ్

## ఓటర్ల జాబితా నుంచి దొంగ ఓట్లు తొలగించాలి

**శంకర్‌పల్లి, జనవరి 12 ప్రభాతవార్త:** ఓటర్ల జాబితా నుంచి దొంగ ఓట్లను తొలగించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, మీర్జాగూడ గ్రామానికి చెందిన కోటా రాజు గౌడ్ శంకర్‌పల్లి మం డల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. తమ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డి నగర్ ఫేజ్ 1, ఫేజ్ 2లో ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి స్థానికేతరులు వసల కార్మికులుగా వచ్చి జీవిస్తు న్నారని తెలిపారు. రాజకీయ నాయకులు వారి రాజకీయ లబ్ది కోసం వారి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్పించి తమకు అనుకూ లంగా వినియోగించుకుంటున్నారని శుక్రవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తూ వినతిపత్రం అందజేశారు. స్థానికేతరులు అయిన వీరికి ఆధార్, ఇల్లు లేకున్నా, స్థిర నివాసం లేకున్నా వారికి దొంగ ఓటరు కార్డులు వందల సంఖ్యలో ఇప్పించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి దొంగ ఓట్లను ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకో వాలని ఆయన ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి : ఎస్సై

టోర్నమెంట్‌లో మాట్లాడుతున్న ఎస్సై కృష్ణ

**కొందుర్గు, జనవరి 12, (ప్రభాతవార్త) :** క్రీడల్లో క్రీడాకారులు గెలు పు ఓటములు సమానంగా తీసుకోవాలని స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ జె.కృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ వీపీఎల్ (4) క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. గత నాలుగు సంవత్సరాలు క్రికెట్ టోర్న మెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడల వలన ఎంతో మానసిక ఉల్లాసం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచి ఎల్గంటి శ్రీధర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు రామ కృష్ణారెడ్డి, కుర్వమల్లయ్య, శ్రీశైలం, భూపాల్‌గౌడ్, శంకరయ్య, శివారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పి.శ్రీనివాస్, పవన్‌గౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిమోను ప్రార్థన మందిరం ప్రారంభం

**కొందుర్గు, జనవరి 12, (ప్రభాతవార్త) :** మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన సిమోను ప్రార్థన మందిరంను శనివారం ప్రారం భిస్తున్నట్లు స్థానిక పాస్టర్ వినయ్‌కుమార్ తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి హైబ్రోక్ చర్చి ప్రధాన దైవ వర్తమానికులు ఎం.జాన్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన సిమోను చర్చిని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఉమ్మడి మం డలాల నుంచి బాధ్యత గల సహోదులు, విశ్వాసులు, నాయకులు, ప్రజలు, అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రోడ్డునిబంధనలు అతిక్రమిస్తే వేటు తప్పదు

**క్యాలెండర్ ఆవిష్కరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్**

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నందిగామ,జనవరి 12, (ప్రభాతవార్త) :** వాహనదారులు రోడ్డు నిబంధనలను తప్పక పాటించాలని నిర్లక్ష్యంగా వ్యవహరించి వాహ న చట్టాలను అతిక్రమిస్తే చర్చలు తప్పవని నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ హెచ్చరించారు. నందిగామ మండలకేంద్రంలో శుక్రవారం మండల ట్రాక్టర్ యూనియన్ వెల